RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 102 శుక్రవారం, ఫిబ్రవరి 07 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665
7382566600

# అంబేడ్కను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్

## రాజ్యసభలో మరోమారు కాంగ్రెస్‌ను దునుమాడిని మోడీ

### అంబేద్కర్‌ను ఓడించేందుకు అనేక కుట్రలుచేసింది



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6:**రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల కాంగ్రెస్‌కు ఏనాడూ గౌరవం లేదని ప్రధాని మోడీ అన్నారు. ఓట్ల రాజకీయంకోసం ఇప్పుడు ఆయన పేరును వాడుకుంటోందని మండిపడ్డారు.రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని మారోసారి టార్గెట్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినదంతా.. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించేదని అన్నారు.. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని ఆరోపించారు, సామాజిక సంస్కర్త పట్ల ఆ పార్టీ దారుణంగా ప్రవర్తించిందన్నారు.. అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవిం చలేదు.. అంబేద్కర్‌ను ఓడించేందుకు కుట్రలు చేసిందని విమర్శించారు.. కానీ, ఇప్పుడు ఓట్ల కోసం జై భీమ్ నినాదాలు చేస్తోంది.. కాంగ్రెస్ రంగులు మార్చే పార్టీ అని దుయ్యబట్టారు.. ఎస్సీ, ఎస్టీల ఆర్థిక వెనుకబాటు తనాన్ని అంబేద్కర్ తొలగిం చాలని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ఆ పని చేయలేకపోయిం దన్నారు..కాంగ్రెస్ బీఆర్ అంబేద్కర్‌తో దారుణంగా వ్యవహ రించింది? వారు ఆయనను వ్యతిరేకించారు.. బాబాసాహెబ్ చెప్పినదంతా కాంగ్రెస్‌ను వ్యతిరేకించేది అని ప్రధాని మోడీ అన్నారు. ప్రతిదానికీ డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ ఉన్నాయి.. వాటిని ధృవీకరించవచ్చన్న ఆయన.. ఎన్నికల్లో బాబాసాహెబ్ ఓడిపోయేలా కాంగ్రెస్ ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదన్నారు.. ఎందుకంటే వారు ఆయనను సహించలేక పోయారు. భారతరత్నకు ఆయన అర్హుడని భావించలేదు అంటూ ఫైర్ అయ్యారు.. సబ్ కా సాత్ కాంగ్రెస్‌కు సాధ్యం కాదు అని స్పష్టం చేశారు..

# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలా

## సిఎల్పి భేటీలో ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్,ఫిబ్రవరి6:** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. నియోజక వర్గాల్లో కొత్త పాత నేతలు సమన్వయంతో సాగితేనే స్థాని క సంస్థల్లో పాగా వేయగలమని సూచిం చారు. కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా బీసీ కుల గణన చేపట్టామని, ప్రతిపక్షాలు అనవ సర రాద్ధాంతా చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేద్దామని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రాభవాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతీ స్థాయిలో విజయాన్ని సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు.



# కేంద్ర కేబిన్ ముందుకు కొత్త ఆదాయచట్టం

## నేటి కేబినేట్ ఆమోదం అనంతరం పార్లమెంట్‌కు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6:** ప్రస్తుత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో త్వరలో కొత్త చట్టం రాబోతోంది. దీనికి సంబం ధించిన బిల్లును వచ్చే వారం పార్లమెంట్‌లో కేంద్రం ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. పాత చట్టంతో పోలిస్తే ఇందులోని నిబంధ నలు అందరికీ అర్థమయ్యేలా ఉండబో తున్నాయని ప్రభుత్వవర్గాలు చెబుతున్నాయి. ఈ బిల్లుపై శుక్రవారం కేబినెట్‌లో చర్చించి ఆమోద ముద్ర వేయనున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం, 1961 స్థానంలో కొత్త బిల్లు తీసుకు రానున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల బ్జడెట్‌లో వెల్లడించిన సంగతి తెలిసిందే. కొత్త బిల్లులో ఆదాయపు పన్ను రేట్లు, శ్లాబులు, బ్జడెట్‌లో ప్రతిపాదించిన టీడీఎస్ నిబంధనలు సైతం పొందుపరచనున్నారు.

# యూజిసి నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి

## డిఎంకె ఆందోళనలో రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6:** యూజీసీ ముసాయిదా విద్యాపరమైన చర్య మాత్రమే కాదని, ఇది మన చరిత్ర, సంప్రదాయం, సం స్కృతి, భాషలపై దాడి చేసేందుకు ఆరెస్సెస్ చేస్తున్న ప్రయత్నం అని కాంగ్రెస్ ఎంపి, ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇదే విష యాన్ని తాను కొంతకాలంగా చెబుతున్నానని అన్నారు. ఈ దేశంలో ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాష విధి ంచాలనే ఆలోచనతోనే వారు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల వి ద్యా వ్యవస్థపై వారు చేస్తున్న ఈ ప్రయత్నం త మ ఎంజెడాను ముందుకుతీసుకెళ్లేందుకే అని రాహుల్ విమర్శించారు. యూనివర్సిటీ గ్రాం ట్స్ కమిషన్ ప్రవేశపెట్టిన నూతన ముసా యిదా నిబంధనలు భాజపాయేతర రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ముసాయిదాకు వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం గురువారం దిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసనలకు దిగింది. ఈ నిరసనలో డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు.



### తెలంగాణలో పీఈ సెట్, ఎడ్ సెట్ షెడ్యూల్

# వివరాలు వెల్లడించిన ఉన్నత విద్యామండలి

**హైదరాబాద్,ఫిబ్రవరి6:** తెలంగాణ లో పీఈ సెట్, ఎడ్ సెట్ షెడ్యూల్‌ను ఉన్నత వి ద్యా మండలి ప్రకటించింది. మార్చి 12న పీఈ సెట్ నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మా ర్చి 15 నుంచి మే 24 వరకు దరఖాస్తులు స్వీక రించనున్నారు. అపరాధ రుసుంతో మే 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించినట్లు ఉన్నత విద్యా మండలి తెలిపింది. జూన్ 11 నుంచి 14 వరకు తెలంగాణ పీఈ సెట్ పరీక్షలు జరగనున్నాయి. తెలంగాణ ఎడ్‌సెట్ నోటిఫికేషన్‌ను కాకతీయ వర్సిటీ విడుదల చేసింది. మార్చి 10న ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 12 నుంచి మే 13 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వర్సిటీ ప్రకటనలో పేర్కొంది.

### తెలంగాణలో విజయవంతంగా బిసి కులగణన

## కాంగ్రెస్ అగ్రనేతలకు మంత్రి సురేఖ లేఖ



**హైదరాబాద్,ఫిబ్రవరి6:**ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణనను విజయవంతంగా చేపట్టిందని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణలో బీసీల హక్కులను పరిరక్షించేందుకు, వారికి మరింత న్యాయం జరిగేలా ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి మంత్రి కొండా సురేఖ గురువారం లేఖ రాశారు. ఇందులో బీసీ కులగణనను కార్యరూపంలోకి తెచ్చేందుకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ

# తెలంగాణకు గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్రం

## రూ. 176.5 కోట్ల విడుదలకు ఆమోదం

**హైదరాబాద్,ఫిబ్రవరి6(ఆర్ఎన్ఎ):** జాతీయ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ "రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి పథకం "కింద తెలంగాణకు రూ.176.5 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద నిర్దేశించిన మైలురాయిని సాధించినందుకు రాష్ట్రాలు ప్రోత్సాహక మొత్తాన్ని పొందేందుకు అర్హులు. తెలంగాణ రాష్ట్రానికి జాతీయ రోడ్డు రవాణా శాఖ అదనపు ప్రోత్సాహక సహాయం అందించింది. తెలంగాణ ఈ పథకం ద్వారా మైల్ స్టోన్ 1లో రూ.51.5 కోట్లు , మైల్ స్టోన్ 2లో రూ.125 కోట్లకు అర్హత పొందింది. అంతే కాకుండా.. మోటార్ వెహికల్ ట్యాక్స్ కన్సెషన్ పథకం కింద తెలంగాణ రూ.50 కోట్లు అర్హత సాధించింది. మైల్ స్టోన్ -2 కింద రాష్ట్ర ప్రభుత్వం 15 సంవత్సరాలు పైబడిన రవాణా వాహనాలను తొలగించేందుకు స్క్రాపింగ్ ప్రణాళికను పంపించింది. ఈ స్క్రాపింగ్ పథకంతో మరో రూ.75 కోట్లు అర్హత సాధించింది. రాష్ట్రంలోని మొత్తం జిల్లాలలో 21 జిల్లాలు ప్రాధాన్యతగా తీసుకుని పని చేయడం ద్వారా తెలంగాణ రూ.31.5 కోట్లు అర్హత పొందింది. ప్రాధాన్యత లేని జిల్లాలకు రూ.20 కోట్లు పొందేందుకు అర్హత పొందింది. ఈ మైలురాయి కింద మొత్తం అర్హత కలిగిన ప్రోత్సాహకం రూ.51.5 కోట్లు. ఈ ఆర్థిక సాయం రాష్ట్రంలో రవాణా రంగం అభివృద్ధికి ఉపయోగపడనుంది. ఇంతలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ అధికారులను ఆదేశిం చారు. జిల్లా కేంద్రానికి అనుసంధానించే లింక్ రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజ ధానితో అనుసంధానించే రోడ్లు, ప్రస్తుత రహదారి మౌలిక సదుపాయాల అప్‌గ్రేడ్ అనే మూడు విభాగాలుగా వర్గీకరించబడిన పనులను చేపట్టడంలో నియమాలను పాటి ంచాలని మంత్రి అధికారులను కోరారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్లకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలను సిద్ధం చేయడానికి కన్సల్టెంట్లను గుర్తించాలని ఆదేశించారు. అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద చేపట్టిన రోడ్ల పురోగతిని సమీక్షించడానికి సీనియర్ ఆర్ అండ్ బీ అధికారులతో సమావేశమైన మంత్రి.. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు




# 12 నుంచి మినీ మేడారం జాతర

## 4 రోజులపాటు జాతర సంబురాలు

### పటిష్ట ఏర్పాటు చేసిన అధికారులు



**హైదరాబాద్,ఫిబ్రవరి6:** ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క, సారల మ్మ మినీ జాతరకు సమయం ఆసన్న మైం ది. మహాజాతర ముగిసిన ఏడాదికి అదే మాదిరిగా మినీ మేడారం జాతర జరుగుతున్న సంగతి తెలిసిందే. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఈ నెల 12 నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు 4 రోజుల పాటు మినీ మేడార జాతర జరగనుంది. బుధవారం మినీ మేడారం జాతరకు అంకురార్పణ జరిగింది. అంటే జాతర ప్రారంభానికి సరిగ్గా వారం రోజుల ముందు గుడి మెలిగె, మండ మెలిగె పండుగను నిర్వహిస్తుంటారు. ఈ నెల 12న జాతర ప్రారంభం కానుండటంతో పూజారులు బుధవారం గుడి మెలిగె పండుగకు శ్రీకారం చుట్టారు. బుధవారం మేడారంలో గల సమక్క ఆలయంలో సిద్ధబోయిన వంశస్థులు, కన్నెపల్లలోని సారలమ్మ ఆలయంలో కాక వంశీయులు గుడి మెలిగె పండుగను నిర్వహించారు. ఈ గుడి మెలిగె పండుగలో భాగంగా పూజారులు గుడిని శుద్ధి చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులతో కలిసి డోలు వాయిద్యాలతో అటవీప్రాంతంలోకి వెళ్లి గుట్టగడ్డిని తీసుకువచ్చారు. గడ్డికి పసుపు, కుంకుమలతో పూజలు చేసిన అనంతరం పూజామందిరాన్ని అలంకరించారు. ఈ మండమెలిగె, గుడి మెలిగె పండుగతో మినీ మేడారం జాతర ప్రారంభమైనట్లేనని పూజారులు వెల్లడించారు.

## రెడ్లపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అనుచిత వ్యాఖ్యలు

# షోకాజ్ నోటీసు జారీ చేసిన పిసిసి



**హైదరాబాద్,ఫిబ్రవరి6:** రెడ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు టీపీసీసీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇటీవల వరంగల్ లో జరిగిన బిసి సభలో మల్లన్న మాట్లాడుతూ.. రెడ్లపై తీవ్ర పదజాలంతో దూషించారు. దీంతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, రెడ్డి సంఘాల నేతలు మల్లన్న ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని.. కాంగ్రెస్ పార్టీ, అతడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేపై కూడా మల్లన్న ఘాటుగానే విమర్శలు చేశారు. ఈ క్రమంలో పీసీసీ క్రమశిక్షణ కమిటీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు ఇచ్చింది. వరంగల్ సభలో చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని క్రమశిక్షణ కమిటీ కోరింది. కులగణన నివేదికపై చేసిన వ్యాఖ్యలపై కూడా వివరణ కోరుతూ నోటీసులు జారీ చేసింది. తీన్మార్ మల్లన్న ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా తన అభిప్రాయాలను పలు సందర్భాల్లో వెల్లడించారు. ప్రభుత్వ కులగణన సర్వేపై పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. దీంతో పాటు కాంగ్రెస్ బీసీ ఎమ్మెల్యేలపై కూడా పలు రకాల వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తాజాగా ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అలాంటి వ్యాఖ్యలు పార్టీలో విభేదాలు తేవడంతోపాటు ఆందోళనలు కలిగిస్తాయని భావించి నిర్ణయం తీసుకుంది. అంతేకాదు మల్లన్నకు అధికారికంగా నోటీసులు జారీ చేయకముందే కాంగ్రెస్ పార్టీ నోటీసుల గురించి ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఏమైనా మీ సొంతమా, కాంగ్రెస్ పార్టీ బీసీలదంటూ వ్యాఖ్యానించారు. పార్టీ పేరుతో తనను బెదిరించాలని చూస్తే కుదరదని హెచ్చరించారు. ఈ

## విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

# విద్యార్థుల ప్రయోజనాలకు ఇది విఘాతం

### కేంద్రమంత్రికి కెటిఆర్ వినతి పత్రం అందచేత

### ఎన్‌హెచ్ 365 పొడిగించాలని గడ్కరీకి కెటిఆర్ వినతి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6:**యూజీసీనూతన మార్గదర్శకాలపై తమ అభిప్రాయాలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు నివేదించినట్లు మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు కేంద్ర మంత్రిని కలిసినట్లు చెప్పారు. రాష్ట్ర వర్సిటీల్లో సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందిం చారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా కొత్త మార్గదర్శకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. 'నూతన నిబంధనల వల్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు నష్టం జరుగుతుంది. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం అధీనంలోకి తీసుకోవాలనుకుంటున్నారు. యూజీసీ నిబంధనల అభ్యంతరాలపై 6 పేజీలతో నివేదిక ఇచ్చాం. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని విన్నవి ంచాం. మరోవైపు ఎన్‌హెచ్-365బి రహదారిని పొడిగి ంచాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామని కేటీఆర్ తెలిపారు.కెటిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నేతల బృందం ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసింది. యూజీసీ ముసాయిదా నిబంధనలపై కేంద్రానికి బీఆర్ఎస్ నేతలు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆ తర్వాత 365బీ జాతీయ రహదారిని సూర్యాపేట-సిరిసిల్ల రహదారిని కోరుట్ల వరకు విస్తరించాలంటూ నితిన్ గడ్కరీని కోరింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. నూతన నిబంధనలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు.



మా అభిప్రాయాలు తెలియజేసేందుకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్లు తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరూద్ధమన్నారు. సెర్చ్ కమిటీల బాధ్యతలను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ.. కొత్త నిబంధనలు రూపొందించారని.. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకోవాలని అనుకుంటుందని ఆరోపించారు. నూతన నిబంధనలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. యూజీసీ నిబంధనలపై అభ్యంతరాలను ఆరు పేజీలతో నివేదిక కేంద్రమంత్రికి ఇచ్చినట్లు వివరించారు. నిబంధనలను సవరించాలని మంత్రిని కోరామన్నారు. ఇలా సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని చెప్పామన్నారు. అలాగే, జాతీయ రహదారి 365బీని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామన్నారు. ఇక పార్టీ పిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడాల్సిందేనన్నారు. అనర్హత వేటు పిటిషన్లపై న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.

# సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మనప్రజాప్రతినిధి//చేర్యాల :** కేజీబీవీ స్కూల్ చేర్యాల విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి, సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల సిఐ శ్రీను, హుస్నాబాద్ షీ టీమ్ బృందం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారతకు పెద్దపీట వేయడం జరుగుతుంది సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి. చేర్యాల మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్లో జరిగిన మహిళ రక్షణ గురించి జరిగిన కార్యక్రమంలో సీఐ శ్రీను మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ బి అనురాధ ఐపిఎస్ ,ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణవేణి, మరియు ఉపాధ్యాయులు హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళ కానిస్టేబుల్ ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ప్రారంభమైన జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం**
**క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి**
**జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**

**మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా :** జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ అయిన హేమచంద్రపురం నందు గల పెరేడ్ మైదానం క్రీడా మైదానం నందు ఈ రోజు జిల్లా పోలీసుల యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా పోలీస్ శాఖలోని విభాగాల వారీగా చేసిన అద్భుతమైన పెరేడ్ ను తిలకించారు.అనంతరం యానిమల్ స్పోర్ట్స్ మీట్ ఫ్లాగ్ ను ఎస్పీ ఆవిష్కరించారు.భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ ముఖ్య అతిథి అయిన ఎస్పీ ని స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించాలని విజ్ఞప్తి చేసిన తర్వాత ఎస్పీ జిల్లా యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించడం జరిగింది.అనంతరం ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే పోలీస్ అధికారులు మరియు సిబ్బంది నిత్యం తమ విధులను సమర్ధవంతంగా నిర్వర్తిస్తున్నారని అన్నారు.విధుల నిర్వహణలో భాగంగా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీసు అధికారులు,సిబ్బందికి ఆటవిడుపు, మానసికొల్లాసం కొరకు ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడలలో ఆసక్తిగల పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.క్రికెట్,వాలీబాల్,చెస్,క్యారమ్స్,టగ్ ఆఫ్ వార్,కబడ్డీ,షటిల్ బాడ్మింటన్,అథ్లెటిక్స్,5 కిలోమీటర్ల పరుగు పందెం వంటి క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.గెలుపోటములు సహజమని క్రీడాకారులందరూ స్పోర్టింగ్ స్పిరిట్ తో ఆడాలని అన్నారు.పోలీసు అధికారులు సిబ్బంది తమ తమ శారీరక సామర్థ్యాన్ని పెంచుకోవడానికి మరియు మానసికోల్లాసానికి ఏర్పాటుచేసిన ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ స్పోర్ట్స్ మీట్ పేరెడ్ ఏర్పాట్లను అద్భుతంగా తయారుచేసిన అధికారులను అభినందించారు. అనంతరం ముందుగా హోంగార్డ్స్ టీమ్ పాల్వంచ సబ్ డివిజన్ మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్ ను టాస్ వేసి ఎస్పీ ప్రారంభించారు.అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయ టీం మరియు ఇల్లందు సబ్ డివిజన్ టీమ్ ల మధ్య ఉత్కంటభరీతంగా జరిగిన క్రికెట్ మ్యాచ్ ను తిలకించారు.






# రైతులకు కనీస మద్దతు ధరపై ఊసే లేదు

**సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిరణ్ కుమార్ రావు**

**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట :** దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగు తు న్న నేపథ్యంలో ఉద్యోగాల కల్పన విషయంలో బడ్జెట్లో ప్రతిపాదనలు ఏవీ కనిపించలేదు. ఉపాధి కల్పన పరిశ్రమల ఏర్పాటు పై దృష్టి సారించలేదు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల మాట ఇక మూలన పడ్డట్టే దేశవ్యాప్తంగా రైతన్నలు కనీస మద్దతు ధర కోసం కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ రైతుల కు కనీస మద్దతు ధరపై ఊసే లేదు. అంతా కార్పోరేట్ల అనుకూ ల బడ్జెట్ మాత్రమే. మరీ ముఖ్యంగా తెలంగాణకు ప్రత్యేకంగా ఎక్కడా బడ్జెట్ కేటాయింపులు లేవు. 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ తెలంగాణ అభివృద్ధిపై పైసా అదనంగా తీసుకురాకపోవడం దురదృష్టకరం. మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం,స్కిల్‌యూనివర్సిటీ,స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ తదితర ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు కేంద్రం తన బడ్జెట్లో కనీస సహాయాన్ని ప్రకటించకపోవడం దురదృష్టకరం. ఈరోజు ప్రకటించిన 50.65 లక్షల కోట్ల బడ్జెట్లో తెలంగాణ వాటా ఎంత? రాష్ట్ర బీజేపీ ఎంపీలు ప్రజలకు ఏం సమాధానం చెబుతారు? ప్రజల్లో ఎలా తిరుగుతారు?తన ప్రభుత్వం కూలిపోకుండా కాపాడుకు నేందుకు మిత్రులని మచ్చిక చేసుకునేందుకే బీహార్, ఏపీ లాంటి రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తున్నారు. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందినట్లు అనేది మోడీ ప్రభుత్వం గుర్తుఎరుగకపోవడం బాధాకరం.



# డైరీ ఆవిష్కరణ చేసిన మంత్రి

**వైద్యారోగ్య శాఖ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**హెల్త్ ఎడ్యుకేషన్ మీడియా ఆఫీసర్స్ వ్యాధుల, చికిత్స ల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో కీలక పాత్ర.**
**హెల్త్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రజలకు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను బాధ్యతతో ముందుకు తీసుకెళ్లాలి**
**మీడియా ఆఫీసర్స్ ల క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**మనప్రజాప్రతినిధి//హైదరాబాద్ :** తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర దైనిందిని డైరీ క్యాలెండర్ లను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు పోవడంలో, వ్యాధుల, చికిత్సల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా ఆఫీసర్ల పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. హెల్త్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమాలను బాధ్యతతో ముందుకు తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు.తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కొప్పు ప్రసాద్, కిరణ్ రెడ్డి, కోశాధికారి తిరుపతిరెడ్డి, సహ అధ్యక్షులు జక్కుల రాములు, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, కటకం శంకర్, శ్రీనివాస్, రేష్మ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఆకస్మిక తనిఖీ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ బడిలోనే చదవాలి**
**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**చీర్లవంచలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల.**
**మరియు తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ**

**మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల తేదీ ,6 ,ఫిబ్రవరి :** గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ బడిలోనే చదివేలా చూడాలని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లి మండలం చీర్లవంచ పరిధి తెనుగు వారిపల్లె లోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, గ్రామంలోని రోడ్లు ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని పంచాయితీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం తరగతి గదులు, మధ్యాహ్నం భోజనం సిద్ధం చేస్తుండగా పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని ఆరా తీశారు.వాటర్ ప్యూరి ఫైర్, ఫ్యాన్లు మరమ్మతులు చేయించి, అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కిచెన్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. పాఠశాలకు మంచి భవనం ఉందని, కానీ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని పేర్కొన్నారు. గ్రామంలోని పిల్లలందరూ ఇదే పాఠశాలలో చదివేలా చూడాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అంది స్తున్న నాణ్యమైన, సాంకేతికతతో కూడిన బోధనపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులు చదువులో రాణించేలా క్రమశిక్షణతో కూడిన భోధన అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కార్తిలాల్ తదితరులు పాల్గొన్నారు.



**75శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరగాలి**

ప్రభుత్వ వైద్యశాలల్లోనే 75 శాతం ప్రసవాలయ్యేలా చూడాలని వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు తంగళ్ళపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీ.హెచ్.సీ) కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీ.హెచ్.సీ ఆవరణలో గడ్డి, నిరుపయోగ మొక్కలు పెరగడంతో వాటిని తొలగించాలని ఎం.పీ.ఓ.ను ఆదేశించారు. పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు. సీసీ కెమెరాలకు మరమ్మత్తు చేయించి, వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం పీ.హెచ్.సీ లోని ఓ.పి. ఇతర రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ల్యాబ్, ఫార్మసీ ఆయా గదులను పరిశీలించి వైద్యులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ దవాఖానల్లో కల్పిస్తున్న సౌకర్యాలపై గర్భిణీలకు అవగాహన కల్పించాలని 75 శాతానికి పైగా ప్రసవాలు ఇక్కడే జరిగేలా చూడాలని ఆదేశించారు. ఏ.ఎన్.ఎం., ఆశా కార్యకర్తలతో నిత్యం సమావేశం ఏర్పాటు చేస్తూ ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో డాక్టర్ అఫిజా బేగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహానందిశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్



**మనప్రజాప్రతినిది//చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట తాజా మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ 51వ జన్మదినం సందర్భంగా మహానంది ఆలయంలో మహానందిస్వరునికి పాలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించిన చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్.ఈ సందర్భంగా చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మాట్లాడుతూ చేగుంట మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో దాసోజీ కృష్ణమూర్తి, జనార్దన్ గౌడ్, వేణు, అమర్నాథ్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచుకు పుస్తె మట్టెలు అందజేసిన పరంజ్యోతి

**మనప్రజాప్రతినిధి//చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీం పూర్‌గ్రామంలో కడు పేద కుటుంబానికి చెందిన బెదరమైన ఎలవ్వ,బాలయ్యల కూతురు ప్రమీల పెళ్లికి చేగుంట ప్రముఖ సంఘ సేవకులు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్, అయిత పరంజ్యోతి పుస్తె మట్టెలు, చీర అందజేసారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, చౌదరి శ్రీనివాస్ పరంజ్యోతికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం లో చేగుంట సొసైటీ డైరెక్టర్ అయిత రఘు రాములు, రాజి వార్డ్ మెంబర్ కట్ట శ్రీనివాస్, బెదరమైన స్వామి. మఠం శ్రీశైలం. దొడ్ల రంగ య్య. కొమ్ము ఎల్లం.బెదరమైన సురేష్. చౌదరి రఘురాములు. గడీల యాదగిరి. బెదరమైన ప్రసాద్. కుమ్మరి శ్రీకాంత్. గుండమైన నవీన్. బెదరమైన నర్సింలు. నీల రాములు గుర్రాల వంశీ. తిప్రమైన మహేష్. బోయిని రాజు. గుండమైన నరసయ్య. ఎగ్గడి కుమార్. వంగ శ్రీధర్. నీల నవీన్. మొల్కు శ్రీను. నీలాంజనేయులు.షేర్ పల్లి స్వామి. నీల నవీన్, ఎల్లం పాల్గొన్నారు.






## డప్పులు అందజేత

**బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి ఐలయ్య**



**మనప్రజాప్రతినిధి//కొండపాక :** కుకునూరుపల్లి మండల్ లకుడారం గ్రామంలో లక్ష డప్పుల చప్పుడు వేల గొంతుకల కార్యక్రమానికి ఐలయ్య డప్పులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలకు చెందిన మాదిగ, మాల సోదరులు లక్ష డబ్బులు వేల గొంతుకలు కార్యక్రమానికి తరలి వెళ్తున్న సందర్భంగా తన వంతు సహాయంగా దళిత సోదరులకు డప్పులను అందజేశారు. ఎస్సీ వర్గీకరానికి అంగీకారం తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎస్సీ, బిసి సోదరులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదర్శ్ బ్యాంకు 27వ వార్షికోత్సవము వేడుకలు






**మనప్రజాప్రతినిధి//హైదరాబాద్ (జీడిమెట్ల) :-** ది ఆదర్శ్ కోపరేటివ్ అర్బన్ బ్యాంకు బోయినపల్లి శాఖ వారి 27వ వార్షికోత్సవము ఘనంగా జరిగినది. ఇందులో భాగంగా బ్రాంచి మేనేజ్మెంట్ కు చెందిన మేనేజరు కె. బ్రహ్మానందం, సహాయ మేనేజర్ పి వెంకటేశం మీడియా సమవేశం విలేకరుల తో మాట్లాడుతూ ఆదర్శ బ్యాంకు ఇప్పటికే 1,300 కోట్ల బిజినెస్ మైలురాయిని దాటిందని చిన్న, సన్నకారు, మధ్యతరగతి ప్రజలకు చేయూత అందించు దిశ లో ముందుకు వెళ్తున్న బ్యాంకు నిరంతరం సేవలు అందిస్తూ ఎన్నో విధాలుగా సామాజిక స్పృహ కలిగిన కార్యక్రమాలు (పిల్లలకు పొదుపు చేయుటకై కిడ్డీ బ్యాంకు కార్యక్రమం చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వారి కొరకు స్వానిధి లోన్స్ రూపాయలు 10,000/- నుండి 50,000/- వరకు ) సత్వరము మంజూరు చేసే విధం గా చర్యలు తీసుకుంటూ ఎందరికో ఎన్నో విధాలుగా సేవలు అందించు బ్యాంకుగా ఆదర్శ బ్యాంకు ముందుకు వెళ్తుంది. అందరూ ఇట్టి బాధ్యత కలిగిన బ్యాంకుల అభివృద్ధికి ఎంతగానో సహకరించవలసిన అవసరం ఉందని ఇందు కోసం బ్యాంక్ చైర్మన్ జి.మదన గోపాల స్వామి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మనప్రజాప్రతినిధి//కొండపాక :** కొండపాక గ్రామాని కి చెందిన బోల్లం నారాయణ గౌడు అనా రోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు మృతుడి కుటుంబానికి ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి 10.వేల రూపాయలు ఆర్థిక సహాయం మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నిరుపేద కుటుంబాలు ఎవరైతే ఉంటారో వారికి చేతునిచ్చేం దుకు తన వంతు సహాయం చేస్తానన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపి భరోసా ఇచ్చారు.



# రెండులక్షల ఆర్థిక సాయం

### బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కలెక్టర్



**మనప్రజాప్రతినిధి/రాజన్నసిరిసిల్ల తేదీ, 06,ఫిబ్రవరి :** రాజన్నసిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన దాసరి రమేష్ కు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్థిక సాయం అందజేశారు. నేరెళ్ల గ్రామానికి చెందిన దాసరి రమేష్ లలిత దంపతుల పాప బుధవారం ప్రమాదవశాత్తు మరణించగా, బాధిత కుటుంబానికి బుధవారం రాత్రి తక్షణ సహాయం కింద రూ. లక్ష అందజేశారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం రూ. మరో లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

# కాంగ్రెస్ లో చేరిన బి కొండాపూర్ మాజీ ఉపసర్పంచ్ తోట రమేష్



**మనప్రజాప్రతినిధి//చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని బి కొండాపూర్ మాజీ ఉపసర్పంచ్ తోట రమేష్ తోపాటు మెతకుపల్లి సతీష్ రెడ్డి, రంగమ్మ గారి గోపాల్ రెడ్డి, ఖాజీ పూర్ శ్రీ కొట్టాల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తోట రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుప్రభాత రావు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు యుగంధర్ రావు జె వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనక్ ప్రవీణ్ కుమార్, మాజి సొసైటీ చైర్మన్ తాడెం వెంగళరావు, అమరేందర్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, అయితే పరంజ్యోతి, జూకంటి రాజు గౌడ్ సంద్రగు శ్రీకాంత్, రాజు, వెంకటేష్, రాధాకృష్ణ తదితరులున్నారు.

# మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడుగా బైన మోహన్ నియామకం



**మనప్రజాప్రతినిధి//చెన్నూర్ :** చెన్నూర్ మాల మహానాడు చెన్నూరు నియోజకవర్గ అధ్యక్షుడుగా బైన మోహన్ ను నియమిస్తూ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు కుంబాల రాజేష్ మోహన్ కు గురువారం రోజున నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ, మాలల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామని, మాలలు సామజికంగా ఆర్థికంగా ఇంకా ఎంతో ఎదగాల్సి ఉన్నదని అందుకోసం తన సాయశక్తులా కష్టపడతానని, విద్యా, ఉపాధి, రాజకీయ ప్రాతినిత్యం వంటి రంగాలలో రాణించేలా పోరాడతామని మోహన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తోకల రమేష్ దండు శంకర్ బోట్ల సంజీవ్ జక్కుల సురేష్ ఆసాది మధు బడుగు తిరుపతి బడికెల సమ్మయ్య దాసరి సారయ్య మద్దెల గోపి పైడిమల్ల చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

# కమర్షియల్ ఇంటిపన్ను చెల్లించని కారణంగా సీల్ చేసిన కమిషనర్ నాగమణి






**మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర దమ్మాయిగూడ :** దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ ఏ. నాగమణి ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి లోని చంద్రబాబు రావు , చంద్రశిరీష కమర్షియల్ ఇంటిపన్ను బకాయి లు చెల్లించని కారణం చేత ఉన్నందు న వారి ఇంటికి సీల్ వేయడం జరిగింది . కావున దమ్మాయిగూడ మున్సిపల్ పరిధి లోని ఇంటి పన్నులు అందరు త్వరగా మున్సిపల్ కార్యాలయమునకు చెల్లించ గలరు .బకాయి లు చెల్లించని యెడల ఇంటికి సీల్ వేయడం జరుగును.ఈ సీల్ వేయుటకు మున్సిపల్ కమిషనర్ ఏ .నాగమణి , మేనేజర్ ఏ.వెంకటేశం,వార్డు ఆఫీసర్స్ ,బిల్ కలెక్టర్స్ పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ సీతారామరెడ్డికి ఘనమైన నివాళి



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక) :** మాజీ సర్పంచి కొణతం సీతారాం రెడ్డిది ఘనమైన చరిత్ర అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. గురువారం నాడు సీతారామరెడ్డి పార్థివ దేహం పై పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ 23 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా నేరేడుచర్ల సర్పంచిగా పనిచేసిన ఆయన నేరేడుచర్లకు ఎనలేని సేవలు చేశారని, ముఖ్యంగా నేరేడుచర్ల నడిబొడ్డులో ఉన్న కుంటలో అనేక మంది పేదవారికి ఇళ్ల స్థలాలు పంచి పెట్టాడని, అనేక మందిని గ్రామపంచాయతీలో ఉద్యోగులుగా నియమించారని, కొత్త నేరేడుచర్ల అభివృద్ధికి విశేష కృషి చేశాడని, మచ్చ లేని నాయకుడిగా ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేశాడని ఆయన గుర్తు చేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్ ఏఐవైఎఫ్ నాయకుడు పరికే భరత్ ఉన్నారు.

# వర్గీకరణలో నేతకాని కులానికి అన్యాయం

**నేతకాని కులానికి ప్రత్యేక కేటగిరి ఏర్పాటు చేయాలి.**
**మాట్లాడుతున్న నేతకాని మహార్ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు నేతకాని**




**మనప్రజాప్రతినిధి//చెన్నూర్ :** నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్ నేతకాని ఆదేశాల మేరకు సీసీసీ నస్పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేతకాని మహార్ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు నేతకాని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలో ఏ,బి,సి లుగా ఏర్పాటు చేసిన గ్రూపులలో నేతకాని కులస్తులను సీ గ్రూప్ లో ఉంచి. నేతకాని కులానికి అన్యాయం చేశారని,గతంలో గ్రూపు-బీ లో ఉన్న బేడ, బుడ్గ జంగాలను ప్రస్తుత జనాభా 1.11.710,2.141% శాతం ఇప్పుడు వెనుకబడిన కులాల జాబి తాలోకి మార్చారు. దళితుల్లో అధిక జనాభా కలిగి, వెనుకబడి ఉన్న కులాల జాబితాలో ఉన్న నేతకాని వర్గాన్ని అభివృద్ధి చెందిన మాల కులాల జాబితాలో పెట్టడం ఎంతవరకు సమంజసమని సునార్కర్ రాంబాబు నేతకాని అన్నారు. నేతకాని కులస్తులు గోదావరి పరివాహక ప్రాంతాలలో, ఆదివాసులతో మమేకమై జీవనం సాగిస్తూ పలుచోట్ల మహర్ లు గా, ఇన్కర్ మహర్ లుగా ఉన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాలలో కలిపి మొత్తం నేతకాని కులస్తుల 18 లక్షలు పైగా ఉంటామని, ప్రస్తుతం నేతకాని జనాభా1.33.072 ,2.55% శాతం గా చూపించి నేతకాని కులానికి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే దిద్దుబాటు చర్యలు చేయాలని వర్గీకరణలో నేతకానిలకు న్యాయం చేసి ప్రత్యేక కేటగిరి ఏర్పాటు చేయాలని సునార్కర్ రాంబాబు నేతకాని ప్రభుత్వం ను కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు జాడి రామ్ చందర్, రాష్ట్ర యువజన అధ్యక్షుడు అనపర్తి యువరాజ్ లు మాట్లాడుతూ నేతకాని కులాన్ని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, ఎదగకుండా మాల కులం కుట్ర దాగుందని స్పష్టం అవుతుంది. మాల ఉపకులం నేతకాని కాదు. మాల వేరు నేతకాని వేరు. మాలల సంఖ్యాబలం చూపించుకోవడం కోసం నేతకాని కులాన్ని అడ్డుపెట్టుకుంటూ మాల సామాజిక వర్గం ఇదివరకే రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడం జరిగింది వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గోలేటి లక్ష్మి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కామెర్ అనూష, నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జుమ్మిడి. గోపాల్, జిల్లా అధికార ప్రతినిధి కొండగొర్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెద్దల లక్ష్మీరాజం, నస్పూర్ మండల అధ్యక్షుడు దుర్గం శివరాం, నస్పూర్ మండల యూత్ అధ్యక్షుడు చాపిడి విగ్నేష్, దుర్గం రాజయ్య, జునుగురు లక్ష్మణ్, జాడి శ్రీనివాస్, పేగరా సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా తనిఖీ కలెక్టర్ మను చౌదరి

**ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని ఆకస్మికంగా తనిఖీ కలెక్టర్ మను చౌదరి**





**మనప్రజాప్రతినిధి//కొండపాక మండల్ :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి సిబ్బందిని ఆదేశించారు. గురువారం దుద్దెడ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాల బాలురు, కొండపాక లో ఉన్న జూనియర్ కళాశాల బాలికలు సంక్షేమ వసతి గృహాన్ని అకస్మతంగా సదర్శించి ఆయా హాస్టల్ లో భోజనం వసతి విద్యా సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గురుకుల విద్యాలయాలు సంక్షేమ హాస్టల్లో ప్రభుత్వం కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించుటకు పెంచిన డైట్ చార్జీలు కాస్టిక్ చార్జీల ప్రకారం విద్యార్థులకు అవి సక్రమంగా అందుతున్నాయో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు, ఎక్స్పైరి డేట్ దాటిన సరుకులను వాడ రాదని వాటి స్థానంలో ఫ్రెష్ సరుకులను వాడాలని చెప్పడం జరిగిందన్నారు, బియ్యం కు సంబంధించి అవసరమైతే సివిల్ సప్లై ద్వారా చర్యలు చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వం కల్పించిన కనీస అవసరాలు అన్ని గురుకులాలు హాస్టల్లో విద్యార్థులకు లభించేలా పర్యవేక్షణ చేస్తున్నామని, పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత 10/10 జిపి సాధించేలా ఫోకస్ పెట్టేలా పర్యవేక్షణ చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించడం జరిగిందన్నారు, ముఖ్యంగా ఈజీగా అర్థమయ్యే సబ్జెక్టులకు ప్రాక్టీస్ చేస్తూ కఠిన తరమైన సబ్జెక్టులను అర్థం చేసుకోవడంలో ఉపాధ్యాయుల సహకారం తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు, వంటగదిని హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆకుకూరలు అధికంగా ఉండేలా నేను ప్రకారం ఆహారం అందించాలని ఇన్చార్జి ప్రిన్సిపల్ కృష్ణను ఆదేశించారు. విద్యార్థులకు అందుతున్న ఆహారం వారి సమస్యలను అడిగి తాగునీరు డ్రైనింగ్ హాల్ క్లాస్ రూమ్ లో పరిసరాలు స్టోర్ వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దిలీప్ నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణ కి మొండిచేయి

**ఆరు గ్యారెంటీ అమలు జరపడంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం**




**మనప్రజాప్రతినిధి//చెన్నూర్ :** సిపిఎం చెన్నూరు ఏరియా కమిటీ సమావేశం చెన్నూరు పట్టణ కేంద్రంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ కేంద్ర బిజెపి బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్లో వ్యవసాయ ఆరోగ్యం విద్య సంక్షేమ పథకాలకు నిధులను తగ్గించి కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయల ప్రయోజనం కలిగిస్తూ పెట్టింది. రైతులు, పంటలకు గ్యారెంటీ మద్దతు ధర కావాలని, వ్యవసాయ అభివృద్ధికి, అధిక నిధులు కేటాయించాలని, దేశవ్యాప్తంగా ఆందోళన చేసినప్పటికీ ఇచ్చిన హామీని అమలు చేయకుండా వ్యవసాయ రంగానికి భారీగా నిధులు తగ్గించింది. భీమా రంగంలో ఉన్న డబ్బులను కోసం కార్పొరేట్ సంస్థలో కట్టబెట్టడం కోసం 100 ఎఫ్డిఐ అమలు చేయాలని నిర్ణయించింది. సంక్షేమ పథకాలకు కోత విధించింది. తమ రాజకీయ ప్రయోజనాల కోసం కోసం మాత్రమే బడ్జెట్ కేటాయింపులను కూడా ఉపయోగించుకుంటుంది. మొత్తం దేశానికి ప్రతినిధిగా కానట్టుగా కొన్ని రాష్ట్రాలకే పరిమితమైన ప్రభుత్వముగా కొనసాగుతున్నది.

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీల పేరుతో ప్రజలను మభ్య పెడుతున్న తప్ప ఇచ్చిన అమలు చేయడం లేదు రెండు సార్లు గ్రామసభలు నిర్వహించి దరఖాస్తుల స్వీకరించింది ప్రజలు ఎంతో ఆశతో దరఖాస్తులు పెట్టుకున్నారు కానీ ప్రభుత్వం న్యాయం చేసే విధంగా వ్యవహరించడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరులపై సిపిఎం పార్టీ రాబోయే కాలంలో చేసే పోరాటాలకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఎం ఏరియా నాయకులు బోడంకి చందు, ఉమారాణి, రవి సరిత, నాగేష్, చంద్రన్న, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# హల్దీ వాగు నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 6 :** హల్దీ వాగులో నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు వెల్దుర్తి తహసిల్దార్ కృష్ణ తెలిపారు. తహసిల్దార్ తెలిపిన వివరాల ప్రకారం వెల్దుర్తి పట్టణ శివారు హల్ది వాగులో నుండి గురువారం పగటి వేళలో ఇసుకను తరలిస్తున్నారు అన్న సమాచారంతో సిబ్బందితో కలిసి దాడులు చేయగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని పోలీసులకు అప్పగించామన్నారు. అలాగే సుమారు పది ట్రాక్టర్ల వరకు ఇసుక దంపును స్వాధీనం చేసుకున్నామని తాసిల్దార్ అన్నారు. ఎవరైనా ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తీసుకొని తరలిస్తే చర్యలు తప్పవని తాసిల్దార్ హెచ్చరించారు. తహసిల్దార్ వెంట ఆర్ ఐ నర్సింగ్ యాదవ్, పోలీసులు, సిబ్బంది ఉన్నారు.

# మారేపల్లిలో శ్రీ పద్మావతి అలివేలు మంగ శ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక విడుదల చేసిన ఉత్సవ కమిటీ





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక న్యూస్ రిపోర్టర్ హాలియా ఫిబ్రవరి 6 :** నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం మారేపల్లి గ్రామంలో వెలసినటువంటి శ్రీ పద్మావతి అలివేలు మంగ శ్రీ వెంకటేశ్వర దేవస్థానము బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో రూపొందించిన బ్రహ్మోత్సవాల పత్రికను ఈరోజు వెంకటేశ్వర స్వామి దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ మరియుబ్రహ్మోత్సవ కమిటీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాల పత్రికను విడుదల చేయడం జరిగింది. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు అయినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల కోరికలు తీర్చుటకై అనుముల మండలం మారేపల్లి గ్రామంలో స్వయంభువై వెలసి ఉన్నారు పూర్వము మారేపల్లి గ్రామంలో ఆ ప్రాంత భక్తులకు కోరిన కోరికలు తీర్చి మోక్ష ప్రసాదాలను గాను శిలపై స్వయంభు వెలసి ఉన్నాడు అప్పటినుండి ఈ బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా దేవాదాయ మరియు ధర్మాదాయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది ఈ సంవత్సరం ఫిబ్రవరి 7వ తారీకు నుండి ఫిబ్రవరి 16వ తారీకు వరకు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగ రంగ వైభవంగా నిర్వహిస్తామని వెంకటేశ్వర స్వామి ఉత్సవ కమిటీ సభ్యులు అన్నారు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి బ్రహ్మోత్సవాలకు భక్తులెల్లరు అధిక సంఖ్య లో పాల్గొని ఉత్సవాలను తిలకించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కాగలరని ఉత్సవ కమిటీ కోరుకున్నారు ఈ కార్యక్రమాన్ని కార్య నిర్వహణ అధికారి అంబటి నాగిరెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు శేష భట్ల శేచాచార్యులు మరియు ఉత్సవ కమిటీ గడిదే శీనయ్య గండికోట సతీష్ మండే ఏడుకొండలు కోట్ల ఉపేందర్ శ్రీమతి అనుముల రాధమ్మ గండు యాదయ్య ఉత్సవ కమిటీ గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.


# ఏపీలో గత ప్రభుత్వ లిక్కర్ అక్రమాలపై కూటమి సర్కార్ సంచలన నిర్ణయం!



**విజయవాడ :**2019 అక్టోబర్ నుంచి 2024 మార్చి వరకూ ఏపీలో మద్యం విధానంపై దర్యాప్తు చేసేలా సిట్ ను ఏర్పాటు చేసింది.ఏపీలో గత ప్రభుత్వ హయాంలో లిక్కర్ పాలసీ విషయంలో అక్ర మాలు భారీ ఎత్తున జరిగాయని కూటమిలోని పార్టీలు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కూటమి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా.. 2019 అక్టోబర్ నుంచి 2024 మార్చి వరకూ ఏపీలో మద్యం విధానంపై దర్యాప్తు చేసేలా సిట్ ను ఏర్పాటు చేసిందిఅవును... గత ప్రభుత్వ హాయమలో ఏపీలోని లిక్కర్ పాలసీ వల్ల అక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయని ఆరోపణలు వినిపించిన వేళ.. తాజాగా ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ కోసం విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు నేతృత్వంలో మరో ఆరుగురు సభ్యులతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందన్ని (సిట్) ఏర్పాటు చేసింది.వాస్తవానికి గత ప్రభుత్వ హయంలో లిక్కర్ పాలసీలో పలు అక్రమాలు జరిగాయని ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ముకేష్ కుమార్ మీనా ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై గత ఏడాది సెప్టెంబర్ లో ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ సమయంలో ఏపీ సర్కార్ సిట్ ఏర్పాటు చేసింది. సీఐడీ పర్యవేక్షణ,
నియంత్రణలోనే సిట్ పనిచేయనుందని అంటున్నారు.ఈ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ కు అన్ని ప్రభుత్వ శాఖలూ సహకరించాలని.. దర్యాప్తు పురోగతిపై ప్రతీ 15 రోజులకు ఒకసారి తమకు నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదే శించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వ్యులు జారీ చేశారు .కాగా... గత ప్రభుత్వ హయాంలో.. ప్రాచుర్యం పొందిన మద్యం బ్రాండ్లు ఏపీ మార్కెట్ లో కనిపించకుండా చేశారని.. వాటిని ఓ ప్లాన్ ప్రకారం అణగదొక్కేశారని.. మాన్యువల్ విధానం ద్వారా మద్యం కొనుగోలు చేసి పెద్ద ఎత్తున అక్రమాలకు తెరలేపారని ఆరోపణలు ఉన్న సంగతి తెలిసిందే!

## తిరుమలలో సమూల ప్రక్షాళన దర్శనం, సేవల్లో ఇక

**తిరుమల:**తిరుమలలో పూర్తి స్థాయి ప్రక్షాళన దిశగా కసరత్తు జరుగుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తిరుమల నుంచి ప్రక్షాళన ప్రారంభిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. తిరుమలకు కొత్త పాలక మండలి నియమించారు. దర్శనం.. సేవల్లో మార్పుల దిశగా కొత్త ఆలోచన లు చేస్తున్నారు. లడ్డూ వివాదం.. తొక్కిసలాట ఘటనతో ప్రభుత్వం అలర్ట్ అయింది. దీంతో, సీఎం చంద్రబాబు ఈ నెల 14న టీటీడీ పై ఉన్నత స్థాయి సమీక్ష కు నిర్ణయించారు. పలు కీలక నిర్ణయా ల దిశగా కార్యాచరణ సిద్దం అవుతోంది.
సీఎం సమీక్ష కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత టీటీడీ బోర్డుతో పాటుగా అధికారులు కొత్తగా బాధ్యతలు స్వీకరించారు. లడ్డూ అపవిత్రం అయిందనే ఆరోపణలు దేశ వ్యాప్తంగా కలకలం రేపాయి. సుప్రీం ఆదేశాలతో ఈ వివాదం పైన ప్రత్యేకంగా ఏర్పాటైన సిట్ విచారణ చేస్తోంది. వైకుంఠ ఏకాదశి టికెట్ కౌంటర్ల వద్ద తిరుపతిలో జరిగిన తొక్కిసలాట వేళ టీటీడీ నిర్వహణ... సమన్వయం పైన చర్చ జరిగింది. ఈ సమయంలోనే టీటీడీలో అధికారులను మార్పు చేస్తారనే వాదన తెర మీదకు వచ్చింది. తిరుపతి స్థాయిలో అధికారుల పై చర్యలు తీసుకున్న ప్రభుత్వం.. తిరుమలలో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదు. దీంతో, ఇప్పుడు ముఖ్యమంత్రి నేరుగా బోర్డు ఛైర్మన్ తో పాటుగా టీడీడీ కీలక అధికారులతో సమీక్ష కు నిర్ణయించారు. కీలక ప్రతిపాదనలుఇప్పటికే తిరుమలలో భక్తులకు దర్శనం.. వసతి తో పాటుగా




సౌకర్యాల దిశగా టీటీడీ కొత్త ప్రణాళి కలను సిద్దం చేస్తోంది. దర్శనం విధానంలో ఏఐ సేవలు వినియోగించుకోవాలని ఇప్పటికే టీటీడీ నిర్ణయించింది. ఈ అంశం పైన ముఖ్యమంత్రి కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. గత ప్రభుత్వంలో తీసుకున్న వివాదాస్పద నిర్ణయాల పైన సమీక్ష చేయనున్నారు. తిరుమలలో అనధికార దుకాణాలు, రెవిన్యూ విభాగంలో అవినీతి.. అధికారుల తీరు పైన ఇప్పటికే నివేదికలు సిద్దం చేసారు. ఈ అంశాల పైన ముఖ్యమంత్రి స్పష్టమైన మార్గనిర్దేశం చేసే అవకాశం ఉంది. ఇక, టీటీడీలో ఉద్యోగుల నేమ్ బ్యాడ్జీల పైన అధికారికంగా నిర్ణయం తీసుకోనున్నారు. ఇక, తొక్కిసలాట ఘటన తరువాత రద్దీ వేళ చేపడుతున్న చర్యల పైన చంద్రబాబు ఆరా తీయనున్నారు.కొత్త నిర్ణయాలుఇప్పటి వరకు వైకుంఠ ఏకాదశి వంటి ప్రత్యేక సందర్భాల్లో తిరుపతిలో టోకెన్ల జారీకి కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇక నుంచి తిరుపతిలో కౌంటర్ల ఏర్పాటు రద్దు చేయాలనేది తాజా ప్రతిపాద నగా తెలుస్తోంది. తిరుమలతో పాటుగా ఆన్ లైన్ ఈ టోకెన్లు జారీ చేసే అంశం పరిశీలనలో ఉంది. దీంతో, టికెట్ల కోసం రద్దీ తగ్గించటంతో పాటుగా భక్తులకు సౌకర్య వంతంగా ఉంటుందనే అంశం పైన చర్చ జరుగుతోంది. ఇక, భక్తుల వసతి సౌకర్యాల విషయంలో ఈ సమీక్ష లో కీలక నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. దీంతో, తిరుమలలో ఈ సమీక్ష తరువాత కొత్త నిర్ణయాలు అమలు అయ్యే అవకాశం ఉంది.

## ఏఆర్ఎస్ఐ ఆత్మహత్య.. కుటుంబ కలహాలతో బలవన్మరణం



**ములుగు జిల్లా :** కుటుంబ కలహాలతో ఏఆర్ఎస్ఐ ఆత్మహత్య చేసుకున్న సంఘటన ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రాలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. భద్రాది కొత్తగూడెం జిల్లా బయ్యా రంలో ఏఆర్ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న నర్సయ్య ఈరోజు ఉదయం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.మృతుని భార్య సునీత ప్రభుత్వ ఉపాధ్యా యు రాలిగా పనిచేస్తుంది. భార్యాభర్తల మధ్య నెలకొన్న గొడవల కారణంగానే నర్సయ్య ఆత్మహత్య చేసుకున్నాడని అతని బంధువులు ఆరోపిస్తున్నారు. భార్య సునీతపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## విధులకు ఆలస్యం ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు



**నిజామాబాద్, విద్యా, వైద్య విభాగం, ఫిబ్రవరి 6 :** ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విధులు నిర్వర్తించాలని, లేకుంటే చర్యలు తప్పవని డీఈవో అశోక్ హెచ్చరించారు. గురువారం నగరంలోని వినాయక్ నగర్ లోని ప్రాథమిక ఉన్నత ప్రభుత్వ పాఠశాలను (జి యూపిఎస్) జిల్లా విద్యా శాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులు రాలేదు. దీంతో సమయ పాలన పాటించని నలుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులను జారీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించడంతో పాటు, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


# విద్యార్థినిపై ముగ్గురు టీచర్ల గ్యాంగ్ రేప్

**కృష్ణగిరి జిల్లా :**కంచె చేను మేసిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. విద్యర్థులకు విద్యాబుద్ధులు చెప్పించి, స్కూల్లో వారికి తల్లితండ్రుల తరహా రక్షణ సైతం కల్పించాల్సిన ఉపాధ్యాయులే కీచకులుగా మారారు. ఇందులో భాగంగా... ఓ విద్యార్థినిపై ముగ్గురు ఉపాధ్యాయులు సాముహిక లైంగిక దాడికి పాల్పడ్డారు. అత్యంత ఘోరమైన ఈ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది.అవును... 30, 40, 50 ఏళ్లు దాటిన ముగ్గురు ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు 13 ఏళ్ల విద్యార్థినిపై సామూహిక లైంగిక దాడికి పాల్పడ్డారనే ఘటన తాజాగా తీవ్ర కలకలం రేపుతోంది! దీంతో... సభ్య సమాజం తల దించుకునేలా కూతురి వయసున్న అమ్మాయిపై ఇలా మృగాలుగా మారి ప్రవర్తించిన ముగ్గురు టీచర్స్ ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు!వివరాల్లోకి వెళ్తే... తమిళనాడు రాష్ట్రంలోని కృష్ణగిరి జిల్లాలోని ప్రహుత్వ పాఠశాలలో మైనర్ విద్యార్థిపై ముగ్గురు ఉపాధ్యాయులు లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో సదరు విద్యార్థిని గర్భం దాల్చింది. ఈ



సమయంలో జరిగిన విషయం తన తల్లికి చెప్పింది. దీంతో ఆమె.. తన బిడ్డను గత నెల రోజులుగా స్కూల్ కి పంపించలేదు!
ఈ సమయంలో స్కూల్ కి సెలవు పెట్టి మరీ అబార్షన్ కోసం సదరు విద్యార్థిని తల్లి ప్రయత్నించారట. ఈ క్రమంలో ఈ విషయం పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి తెలిసిందని అంటున్నారు. దీంతో... దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన.. ఈ విషయంపై శిశు సంక్షేమ అధికారులను ఆశ్రయించి, బాధితురాలితో ఫిర్యాదు చేయించారు.వెంటనే... అధికారులు సదరు విద్యార్థిని కృష్ణగిరి జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం ఈ ఘటనపై అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో.. రంగంలోకి దిగిన పోలీసులు ఆ ముగ్గురు ఉపాధ్యాయులపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని డీఈవో సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది.
ఇక పోలీసులు అదుపులోకి తీసుకున్న ఉపాధ్యాయులు వరుసగా చిన్నస్వామి (57), ప్రకాశ్ (37), ఆర్ముగం (45) గా చెబుతున్నారు. ఈ ఘటన బయటకు రావడంతో.. నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజలు, విద్యార్థుల తల్లితండ్రులు డిమాండ్ చేస్తున్నారు. మరోపక్క స్టాలిన్ సర్కార్ పైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


# పవన్ ను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న ఏమిటీ 'స్పాండిలైటిస్'!



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన వైరల్ ఫీవర్ తో పాటు స్పాండిలైటిస్ తో బాధపడుతున్నట్లు ఉప ముఖ్య మంత్రి కార్యాలయం వెల్లడించింది. ఈ సమయంలో.. పవన్ ను అంతలా ఇబ్బంది పెడుతున్న ఆ స్పాండిలైటిస్ ఏమిటి.. అది ఎంత ప్రమాదం.. అది ఎందుకు వస్తుంది.. మొదలైన చర్చలు తెరపైకి వచ్చాయి.అవును... పవన్ కల్యాణ్ అనారో గ్యంతో బాధపడుతున్నట్లు డిప్యూటీ సీఎం ఆఫీస్ వెల్లడించింది. ఈ సందర్భంగా.. ఆయన వైరల్ ఫీవర్ తో ఇబ్బం దిపడు తున్నారని.. జ్వరంతోపాటు స్పాండిలైటిస్ బాధపెడుతోందని.. వైద్యుల సూచనల మేరకు ప్రస్తుతం విశ్రాంతి తీసుకుం టున్నారని.. వీటి మూలంగా గురువారం జరిగే రాష్ట్రం క్యాబి నెట్ మీటింగ్ కు పవన్ కల్యాణ్ హాజరుకాకపోవచ్చని తెలిపింది.దీంతో... పవన్ ఫ్యాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అంటున్నారు. గతంలో ఆయన పలుమార్లు వెన్ను నొప్పితో బాధపడ్డారని.. ఈ సమయంలో ఆయనను అంతగా ఇబ్బంది పెడుతున్న ఈ స్పాండిలైటిస్ వ్యాధి ఏమిటి.. ఇది ఎందుకు వస్తుంది.. లక్షణాలు ఏమిటి.. ఎంత ప్రమాదకారి మొదలైన విషయాలు తెరపైకి వస్తున్నాయి.వాస్తవానికి స్పాండిలైటిస్ అనేది మెడదగ్గర గట్టిగా దెబ్బ తగలడం, ఎక్కువసేపు కూర్చోవడం వల్ల వస్తుందని అంటున్నారు. దీనివల్ల మెడ నుంచి వెన్నుముక వరకూ విపరీతమైన నొప్పి వస్తుందని.. ఈ వ్యాధి మహిళల కంటే రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా పురుషులను ప్రభావితం చేస్తుందని చెబుతున్నారు. కొన్ని సందర్భంగాల్లో కనీసం మెడను పక్కకు కూడా తిప్పనివ్వదని అంటున్నారు.ఈ క్రమంలోనే తీవ్రమైన మెడనొప్పి వల్ల తల తిరగడం, కళ్లు తిరిగి పడిపోవడం, నడుస్తున్న సమయంలో ముందుకు తూలిపోతున్నట్లు అనిపించడం వంటివి జరుగుతాయని చెబుతున్నారు. వీటితో పాటు వాంతులు, వికారం వంటివి ఉంటాయని.. చేతులు, కాళ్లు తిమ్మిరులుగా అనిపిస్తాయని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే పవన్ కల్యాణ్ వైద్యుల సమక్షంలో విశ్రాంతి తీసుకుంటున్నారని చెబుతు న్నారు.కాగా... అటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా విధులు నిర్వహిస్తూ.. మరోపక్క ఇప్పటికే ఒప్పుకుని కొంత షూటింగ్ కూడా చేసుకున్న సినిమాలను వీలైనంత త్వరలో ఫినిష్ చేసి, విడుదల చేయాలని పవన్ భావిస్తున్నారని అంటున్నారు. ఈ సమయంలో ఆమె అటు మానసికంగానే కాకుండా.. ఇటు శారీరకంగానూ తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నట్లున్నారని అభిమానులు భావిస్తున్నారు.

# 'ఫ్రీ పనామా'నెగ్గిన ట్రంప్ 48 ఏళ్ల తర్వాత ఫ్రీ జర్నీ!

**అమెరికా :**అయితే, తమ దేశానికి చెందిన ఆస్తిపై అమెరికా పెత్తనం ఏమి టంటూ పనామాలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. తానే కట్టించిన కాల్వలో.. తానే ఫీజు కడుతూ ప్రయాణించింది అమెరికా.. దాదాపు ఐదు దశాబ్దాలుగా ఇదే జరుగుతోంది.. కానీ, ఇప్పుడు కథ మారింది. పనామాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పంతం నెరవేరింది. నౌకాయాన భారం తగ్గిస్తూ 1914లో అట్లాంటిక్-పసిఫిక్ సముద్రాలను కలుపుతూ అమెరికా భారీ వ్యయంతో పనామా కాల్వను నిర్మించింది. మొదట్లో దీనిని అమెరికానే నిర్వహించింది. అయితే, తమ దేశానికి చెందిన ఆస్తిపై అమెరికా పెత్తనం ఏమిటంటూ పనామాలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. చివరకు ఘర్షణలు కూడా చెలరేగాయి.పరిస్థితులు తీవ్రంగా మారడంతో 1977లో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న జిమ్మీ కార్టర్ పనామా కాల్వను తటస్థంగా ఉంచే షరతుపైఅప్పజెప్పారు. ఏ ముప్పు వచ్చినా అమెరికాకు దానిని రక్షించుకొనే హక్కు ఉంది. అమెరికా అప్పగించాక పనామా ప్రభుత్వం కూడా కాల్వ అభివృద్ధికి



భారీగానే ఖర్చు చేసింది.ట్రంప్ పనామా కెనాల్ విషయంలో మొదటినుంచి ఒకటే పట్టుదలగా ఉన్నారు. ఆ పంతం ఇప్పుడు కొంత నెగ్గించుకొన్నారు. పనామా కాల్వలో అమెరికా నౌకలు ఉచితంగా ప్రయాణించేందుకు ఆ దేశం ఒప్పుకొనేలా చేశారు. ఈ మేరకు అమెరికా రక్షణ మంత్రి హెగ్సే, పనామా పబ్లిక్ సెక్యూరిటీ మంత్రి ఫ్రాంక్ అలెక్స్ కు మధ్య ఒప్పందం కుదిరింది. దీనిప్రకారం యుద్ధ నౌకలు ఈ కెనాల్ నుంచి ప్రయాణించినప్పుడు ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం ఉండదు.అమెరికాకు భారీగా మిగులు..పనామాలో ఫ్రీ జర్నీతో అమెరికా ప్రభుత్వ నౌకలకు భారీ మొత్తంలో నగదు మిగులుతుందని భావిస్తున్నారు. పనామా అక్రమ వలసదారులపై విరుచుకుపడుతోందని అమెరికా రక్షణ మంత్రి మెచ్చుకొన్నారు. పనామా కాల్వలో ఫ్రీ జర్నీని అమెరికా విదేశాంగ శాఖ కూడా ధ్రువీకరించింది. కొన్నేళ్ల కిందటే పనామా అమెరికాకు రాయితీలు ఇవ్వాలని నిర్ణయించుకుంది. మరిప్పుడు ఎంతవరకు ఇస్తారో చూడాలి.తాజా అంగీకారంతో ట్రంప్.. పనామా కాల్వను తిరిగి స్వాధీనం చేసుకోవడం నిలిచిపోతుంది. ఓ దశలో సైనిక శక్తినీ ఉపయోగిస్తామని ఆయన హెచ్చరించిన సంగతి తెలిసిందే.అమెరికాకు చెందిన 40 శాతం కంటైనర్లు పనామాలో ప్రయాణిస్తాయి. అయితే, ఇక్కడ చైనా సంస్థలు ఓడరేవుల్లో పెట్టుబడి పెట్టాయి. ఇది ట్రంప్ నకు కంటగింపుగా మారింది.

# శవాలను దాటుకుంటూ.. సవాళ్లను ఈదుకుంటూ.. అమెరికా నుంచి వలసదారుల ప్రయాస



**అమెరికా :**సైనిక విమానంలో.. ఒకటే బాత్రూంలో.. వేల కిలోమీటర్ల ప్రయాణం.. ఇదీ అమెరికా వెనక్కుపంపిన భారత వలసదారుల గాథ.. మరి దీనికి ముందు ఏం జరిగింది..?ఎలాగోలా పరాయి గడ్డకు చేరి.. అక్కడే కలో గంజో తాగుతూ.. కాయకష్టం చేసుకుంటూ.. వీలైతే చదువుకుంటూ జీవనం సాగించిన వాం౯తా.. ఉన్నపళంగా కట్టుబట్టలతో బయటకు వెళ్లాల్సి వచ్చింది. ఒకే ఒక్క సంతకం పోటు వారిని దేశం నుంచి గెంటేసింది.. సైనిక విమానంలో.. ఒకటే బాత్రూంలో.. వేల కిలోమీటర్ల ప్రయాణం.. ఇదీ అమెరికా వెనక్కుపంపిన భారత వలసదారుల గాథ.. మరి దీనికి ముందు ఏం జరిగింది..?సరైన అనుమతులు లేకుండా తమ దేశంలో ఉంటున్న విదేశీయులను ట్రంప్ సర్కారు అమెరికా నుంచి బలవంతంగా పంపుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా 205 మంది భారతీయులను సీ17 సైనిక విమానంలో తరలిస్తున్నట్లుగా రెండు రోజుల కిందట కథనాలు వచ్చాయి. అయితే, బుధవారం పంజాబ్ చేరిన విమానంలో 104 మంది మాత్రమే ఉన్నారు. అడ్డదారిలోనైనా అమెరికా కలలు నెరవేర్చుకోవాలని.. తమ కుటుంబాలకు మంచి జీవితం ఇద్దామనుకుని వెళ్లినవారు. ఇప్పుడు వీరి భవిష్యత్తు ఏమీ తోచడం లేదు.పంజాబ్ రాష్ట్రం హెూషియాపూర్ జిల్లా తహ్లీ గ్రామ వాసి హర్విందర్ సింగ్ అమెరికాలో వర్క్ వీసా ఇప్పిస్తానంటే ఓ ఏజెంట్ కు రూ.42 లక్షలు ఇచ్చాడు. కానీ, వీసా రాలేదని చెప్పడంతో ఢిల్లీ నుంచి ఖతర్.. అనంతరం బ్రెజిల్ చేరాడు. చివరగా అమెరికా గడ్డపై కాలుమోపాడు. ట్రంప్ దెబ్బతో మళ్లీ మొదటికి వచ్చాడు.బ్రెజిల్ నుంచి పెరూ విమానం ఎక్కిస్తామన్నారు. అదేమీ చేయలేదు. తర్వాత ట్యాక్సీల్లో కొలంబియా, పనామా తీసుకెళ్లి నౌక ఎక్కిస్తామన్నా అదీ లేదు. రెండురోజుల పాటు అక్రమమార్గంలో ప్రయాణించాం. తర్వాత పర్వతాల్లో వెళ్లాం. మెక్సికో సరిహద్దుకు చేరేందుకు చిన్న బోటులో కుక్కేశారు. 4 గంటలు ప్రయాణించాక బోటు తిరగబడి ఒకరు, పనామా అడవిలో మరొకరు చనిపోయారు" అని అతడు వాపోయాడు.పంజాబ్ లోని దారాపూర్ గ్రామానికి చెందిన సుఖ్ పాల్ సింగ్ 15 గంటలు సముద్రంపై, 45 కి.మీ. పర్వతమార్గంలో ప్రయాణించాడు. ఈ క్రమంలో గాయాలైతే మరణమే అని.. దారిలో ఎన్నో మృతదేహాలు కనిపించాయని, కొద్దిసేపట్లో మెక్సికో దాటి అమెరికాలోకి చేరతామనగా జలంధర్ కు చెందిన ఓ వ్యక్తి అరెస్టయ్యాడు. మా ప్రయాణం వృథా అయింది" అని సుఖ్ పాల్ తెలిపాడు. 14 రోజులు చీకటి గదుల్లో బంధించారని సూర్యుడిని చూడనే లేదని చెప్పాడు. వేలాది పంజాబీ యువకులు, పిల్లలను చూశానని వారందరిదీ ఒక్కటే దుస్థితి అని చెప్పుకొచ్చాడు.అమెరికా నుంచి వచ్చేసి నవారిలో హరియాణా, గుజరాత్ కు చెందినవారు 33 మంది చొప్పున ఉన్నారు. 30 మంది పంజాబీలు,ఉన్నారు.